


## చెప్పుకోండి

- ఊపితే ఊగుతాయి కానీ.. పీకితే మాత్రం రావు?
  **- చేతివేళ్లు**
- మూసింది తెరువ! తెరువంగ అరువ?
  **- ఆవలింత**
- నూరుగురు అన్నదమ్ముళ్లకు ఒకటే మొలతాడు?
  **- చీపురు**

## పెద్దల మాట



సంతోషంతో, తృప్తిగా జీవించే మనిషికి సహజమైన సిరిసంపదలు లభించినట్లే!

**- సోక్రటీస్**

## మీకు తెలుసా?



**అంటార్కిటికా..** భూమిపై అతిశీతల ప్రదేశం. ఇక శీతకాలంలోనైతే చలితీవ్రత మరింత పెరిగి.. మైనస్ డిగ్రీ సెంటీగ్రేడ్ ఉష్ణోగ్రతలు నమోదవుతాయి. అంతటి చలిలో వేడి రక్తం ఉండే ఏ జీవి అక్కడ గుడ్లను పొదగలేదు. కానీ, ఎంపరర్ పెంగ్విన్లు మాత్రం.. అంటార్కిటికాలోని గడ్డకట్టే చలిలోనూ వాటి గుడ్లను పొదుగుతాయి.

## తెలుగు కథ

# సావు ఏడుపు

**పక్కూల్లె** ఓ లచ్చాదికారి సచ్చిపోయిండు. సావుకు మన తిక్క శంకరయ్య గూడ వోయిండు. అక్కడ అందరు ఏడుత్తాంటె.. ఈనె గూడ ఎక్కెక్కి ఏడ్వవట్టిండు. ఈనె ఏడ్పు సూశినోల్లంతా.. ఆపుకోలేక ఎక్కెక్కి ఏడ్వ వట్టిండ్లు. సచ్చిపేయిన లచ్చాదికారి సోపతాయినె మన తిక్క శంకరయ్యను జూశి.. 'ఈడు నాకంటె ఎక్వ సోపతా!?' అనుకొని.. ''ఇంతగనం ఏడుత్తున్నవు? నీకు మావోడు అంత ఎర్కనా!?'' అంట అడిగిండు. దానికి తిక్క శంకరయ్య.. ''నాకు ఆయినె ఎర్కుంటె నేనెందుకు ఏడుత్త! ఎర్కలేదనే గింత తండ్లాట! ఎర్కుంటె.. ఇల్లునామాల నాకింత భూమిజాగ రాసిత్తుండె గదా! గందుకనే ఏడుత్తున్న!'' అంట మొత్తుకున్నడు. అందరు తెల్లమొకమేసి సూడవట్టిండ్లు. మనోడు మొత్తుకునుడైతే ఆపుతలేడు.

✍... పత్తిపాక మోహన్



## తేడాలు కనిపెట్టండి





**ఒకేలా కనిపిస్తున్న ఈ రెండు చిత్రాల్లో 6 తేడాలున్నాయి. అవేంటో కనిపెట్టండి.**

## పూరించండి

**బొమ్మ ఆధారంగా ఖాళీలను పూరించండి.**



_AT

K H J

## టంగ్ ట్విస్టర్స్

Babbling, blumbing, band of balloons

## పద్యం - భావం

**త్రాడు పామటంచు దాజూచి భయపడు**
**దెలిసి త్రాడటన్న దీరు భయము**
**భయము తీరినపుడె బ్రహ్మంబు తానగు**
**విశ్వదాభిరామ! వినుర వేమ!**

**తాత్పర్యం :** తాడును పాముగా భ్రమించి భయపడతాడు మనిషి. అది పాము కాదు.. తాడు అన్న నిజాన్ని తెలుసుకున్న క్షణంలో భయం తొలగిపోతుంది. భయం తొలగిపోతే ఆనందం కలుగుతుంది. రజ్జుసర్ప భ్రాంతి (తాడు పాము భయం) లాంటిదే జీవితం. ఈ సత్యాన్ని గుర్తించినవాడు తానే బ్రహ్మ అవుతాడు. అందుకే 'ఆనందో బ్రహ్మ' అని అన్నారు.